RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక : 103 బుధవారం ఫిబ్రవరి 5 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## పాటాలు చెప్పిన ఎంఈవో అంజయ్య

మనప్రజాప్రతినిధి//అక్బర్‌పేట భూంపల్లి: అక్బర్ పేట భూంపల్లి మండలం ఖాజీపూర్ హైస్కూల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు కోసం రాబోయే మార్చ్ ఆన్ వెల్ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాదించలని అక్బర్పేట భూంపల్లి మండల ఎంఈవో దోమకొండ అంజయ్య విద్యార్థులకు తన అనుభవ పాఠాలు చెప్పారు.విద్యార్థిని విధ్యార్థులు ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా ఉన్నత శిఖరాలు అమనదుకొని తల్లి తండ్రులకు,పుట్టిన గ్రామానికి పేరు తీసుకరావలని




విద్యార్థులకు సూచనలు చేశారు. పదవ తరగతి మీ జీవితాలకు మొదటి మెట్టు లాంటిదని ఇక్కడినుండి ఎదురుతిరిగి చూడకుండా అలగే మెట్లు ఎక్కుతూ ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్ రాజు మరియు ఉపాద్యాయులు ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చేయి

మనప్రజాప్రతినిధి//నంగునూర్: – పవన్ కుమార్ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని సిద్దిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ విమర్శించారు. నంగునూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో సాదుల పవన్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి




తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం సిగ్గుచేటని, కేంద్రం విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండిపడ్డారు. విద్యను ప్రయోజనవంతంగా అభివృద్ధి చేస్తున్నామనే ప్రచారం ఉన్నప్పటికీ, వాస్తవాలు కేంద్ర విధానాలు విరుద్ధంగా ఉన్నాయనీ, జీడీపీలో విద్య రంగానికి కేటాయింపు 6 శాతం ఉండాలి కానీ, బడ్జెట్‌లో కేవలం 2.8 శాతం మాత్రమే కేటాయించారని విమర్శించారు. 100 శాతం నాణ్యమైన పాఠశాల విద్య, సమ్మిళిత వృద్ధి అనే వాగ్దానం అమలు చేయడంలో కేంద్రం విఫలమైందని విమర్శించారు. అలాగే కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు పక్షపాతం చూపించింది. 8 మంది ఎంపీలు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఉన్నప్పటికీ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై నోరు మెదప లేదన్నారు. బీహార్, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలకు వరాలు కురిపిస్తూ, తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు మొండి చెయ్యి చూపించడం తీరని అన్యాయమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బడే.అశోక్, నవీన్, బొజ్జ గోపి, శ్రీధర్, రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆస్పత్రిని సందర్శించిన సినీ నటుడు సుమన్

**-సత్య సాయి ఆసుపత్రి చిన్న పిల్లల జీవితాలకు సజీవనంగా నిలిచింది**
**-సుమారు 34 వేల గుండె ఆపరేషన్ చేయడం గొప్ప విషయం**
**-ఆస్పత్రిని సందర్శించిన ప్రముఖ సినీ నటుడు సుమన్**



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:కొండపాక శివారిలో గల ఆనంద నిలయం సమీపంలో ఏర్పాటైన శ్రీ సత్య సాయి సంజీవని సెంటర్ ఫర్ హార్ట్ కేర్ రీసెర్చ్ సెంటర్ ను సోమవారం సినీ నటుడు సుమన్ సందర్శించాడు. ఈ సందర్భంగా సినీనటుడు మాట్లాడుతూ.. చిన్నపిల్లల గుండె ఉచిత ఆపరేషన్లు చేయడం అంటే ఎంతో కష్టతరమైనదని అలాంటి సర్జరీలను వైద్యులు విజయవంతంగా నిర్వహిస్తూ అనంతరం వారికి సేవలు అందిస్తూ భవిష్యత్ తరాలను అందిస్తున్న వైద్యులను అభినందించారు, సుమారు 34 వేల గుండె ఆపరేషన్ చేయడం గొప్ప విషయం అన్నారు, ఇక్కడ ఆసుపత్రి ఏర్పడడం ఇక్కడి ప్రాంత ప్రజలకే





కాకుండా తెలంగాణ ప్రాంత వాస్తులకు అదృష్టమని బాబా ఆశీర్వాదంతో ముందుకు సాగుతుందన్నారు, ఈ ఆస్పత్రిలో ఉచిత సేవలు అందించడం దేశంలో ఎక్కడ లేదన్నారు. ఎంతోమంది పేద ప్రజల వారి పిల్లల గుండె జబ్బులకు వైద్యం చేయించుకోలేక దిక్కుతో ఉన్న వారందరికీ ఈ ఆస్పత్రి అండగా నిలిచి ఉచిత చికిత్సలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు, అనంతరం ఆపరేషన్లు చేసిన నలుగురు చిన్నారులకు మెమో0టోలను అందజేసి ఆసుపత్రిలో ఆపరేషన్ల తీరును ఆపరేషన్ చేసుకున్న పసి హృదయాలను పలకరించాడు. ఆస్పత్రి చైర్మన్ శ్రీనివాస్ సంకల్పంతో ఆసుపత్రి ఏర్పాటు చేసి పసి హృదయాలకు చికిత్సలు అందిస్తూ భవిష్యత్ తరాలను అందించాలని సంకల్పంతో ముందుకు వెళ్లాలన్నారు, ఈ కార్యక్రమంలో డాక్టర్లు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్




మనప్రజాప్రతినిధి//జహీరాబాద్: అసెంబ్లీ ముట్టడికి బయలు దేరుతున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్ తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల జెఏసి ఇచ్చిన పిలుపుమేరకు ఉదయం జహీరాబాద్ నుండి హైదరాబాద్ తరలి వెళ్తున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, తాజా మాజీ సర్పంచులు చిన్న రెడ్డి (శేఖపూర్) విజయ్ ( రాయిపల్లి డి) లను పట్టణంలోని అతిథి హోటల్ వద్ద జహీరాబాద్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు తమ పదవి కాలం ముగిసి ఒక సంవత్సరం గడిచిపోయినా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో రాష్ట్ర సర్పంచుల జెఏసి అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో జాహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉదయమే హైదరాబాద్ కు తరలి వెళ్ళడానికి సిద్ధం కావడంతో పోలీసులుఅరెస్టు చేశారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఉద్యమానికి సిద్ధమైనట్టు తెలిపారు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పంచాయతీలో నిధులు అందుబాటులో లేకపోయినప్పటికీ సర్పంచులు అప్పు చేసి మరి అభివృద్ధి పనులు చేశారని ఆ బిల్లులు చెల్లించకపోవడం విచారకరమని ఆవేద వ్యక్తం చేశారు బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు గ్రామ ప్రథమ పౌరులుగా ఉండి ప్రజలకు సేవలందించిన మాజీ సర్పంచ్ లు తమ బిల్లుల కోసం అడిగే ప్రయత్నం చేస్తే పోలీసులు అరెస్టు చేయడం తగదని వారు ఖండించారు తదనంతరం పోలీసులు సొంత పూచీకత్తు పై విడుదల చేసారు.

## ఎమ్మెల్సీ కవిత ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: సోమవారం హైదరాబాద్ నుంచి కరీంనగర్ కు వెళ్తున్న భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కొండపాక మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కొమురవెల్లి కమాన్ వద్ద మల్లికార్జున స్వామి కండువా కప్పి ప్రసాదంతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఎమ్మెల్సీ కవిత ఒక్కొక్కరిని ఆప్యాయంగా పలకరించారు, ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నున్నా యువసేన ఆధ్వర్యంలో తుమ్మల యుగంధర్ బర్త్ డే వేడుకలు

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: నున్నా యువసేన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి తుమ్మల యుగంధర్ హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నున్నా రామకృష్ణ,ఉపసర్పంచ్ మామిళ్ల సత్యనారాయణ, పల్లెవాడ నరసింహారావు, మాజీ సర్పంచ్ తగరం పుల్లయ్య, షేక్ మస్తాన్ వలీ, లచ్చిరెడ్డి, మామిళ్ల కృష్ణయ్య, ఇంజమళ్ళ రాజా మరియు నున్నా యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# లబో!దిబో ...!

## శ్రీకాళహస్తి బస్టాండ్ పేరుకు గొప్ప






**-శ్రీకాళహస్తి బస్టాండ్ లో పేరు దెబ్బ ఊరు గొప్పగా బస్టాండ్ లో ఉన్న డార్మెంటరీ శిధిలావస్థకు చేరుకున్న పట్టించుకోని అధికారులు....**

మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్త: శ్రీకాళహస్తి మండలం... వివరాల్లోకెళ్తే శ్రీకాళహస్తి మహా పుణ్యక్షేత్రంలో ప్రపంచంలో నలుమూలల నుంచి యాత్రికులు మరియు భక్తులు భారీగా తరలి వచ్చే ప్రదేశం ఇది ఇలాంటి మహా పుణ్యక్షేత్రంలో బస్టాండ్ లొ సుదీర్ఘ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వారికి ఒకవేళ రాత్రి వేళలో ఇదే బస్టాండ్ లో నిద్ర చేయాల్సి వస్తే డబ్బున్న వాళ్ళైతే లగ్జరీ రూమ్ కు లేదంటే మిడిల్ క్లాస్ వాళ్ళు అయితే ఏ చిన్న రూములో గదుల్లోనూ సేదతీరి దర్శనం చేసుకుంటారు నిరుపేదలన్న వాళ్లు దర్శనానికి వస్తే ఇలాంటి డార్మెంటరీ రూములు నిద్ర చేయాల్సి ఉంటుంది అలాంటి డార్మెంటరీ రూము శిధిలావస్థకు చేరుకొని చాలా కాలం అయింది ఇలాంటి వాటిని పట్టించుకోకుండా అభివృద్ధి పథంలో ముందుకు పోతామంటూ ప్రతి ఒక్కరు కూడా చెప్పుకోవడం చర్చినీ అంశం ఏ రాజకీయ నాయకులు వచ్చినా ఎన్ని పార్టీలు మారినా ఫలుదా పాలు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోని వైనం అయ్యా ఎప్పటికైనా సంబంధిత అధికారులు అందరూ కూడా కన్నులు తెరిచి ప్రతి ఒక్కరు కూడా పేద ప్రజలు నిద్రపోచోటను మరమ్మతులు చేస్తారని ఇక్కడికి విచ్చేసే పేద ప్రజలందరూ కోరుకుంటున్నారు.

# గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన బాధితులకు ఆపన్న హస్తం




రాజన్నసిరిసిల్లజిల్లా//మన ప్రజా ప్రతినిధి:గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన బాధితులకు ఆపన్న హస్తం అందించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిరిసిల్ల టౌన్ సి. ఐ కృష్ణ .బిరాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు చిన్న బోనాలకు చెందిన 1.పడిగ శంకర్ 2.కాల్వ నవీన్,3. పడిగే రమేష్ కామారెడ్డి జిల్లాకు చెందిన , గల్ఫ్ ఏజెంట్ ధర్మపురి చెప్పిన మాయమాటలు నమ్మి ఉపాధి నిమిత్తం మాల్దీవులకు వెళ్లడం జరిగింది. అక్కడ వారికి సరైన ఉపాధి దొరకకపోవడంతో పాటు కనీసం తినడానికి తిండి కూడా లేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్న క్రమంలో ,ఈ సమస్యను స్థానిక మాజీ కౌన్సిలర్ బొలగం నాగరాజు గౌడ్ దృష్టికి తీసుకురాగా, దీనిపై వెంటనే స్పందించి సిరిసిల్ల పట్టణ సీఐ కె కృష్ణ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సిఐ చొరవతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశల మేరకు ఇండియా ఎంబసీ తో మాట్లాడి, బాధితులను స్వగ్రామానికి రప్పించడం జరిగింది. అన్యాయానికి గురైన బాధితులకు అండగా నిలిచి వారిని తమ సొంత గూటికి చేరడానికి కృషి చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారికి సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ కి వారి కుటుంబం తరపున, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా విదేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్లదలచుకున్న వ్యక్తులు ఏలాంటి పరిచయాలు లేకుండా, ముక్కు ముఖం తెలవని గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోకూడదని, దీనికోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా టామ్ కామ్ అనే వెబ్ సర్వీస్ సేవను అందిస్తున్నందున ,ఈ వెబ్ సర్వీసును వినియోగించుకోవలని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు సమస్య తన దృష్టికి తీసుకు వెళ్ళగానే స్పందించి తమ వెంట ఉండి తమకు న్యాయం చేసిన మాజీ కౌన్సిలర్ నాగరాజు గౌడ్ కి బాధితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# అర్ధరాత్రివేళలో రోడ్లపై తిరుగుతున్న 10 మందిపై కేసు నమోదు




మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ఖమ్మం నగరంలో విస్తృతంగా పోలీసు తనిఖీలు..: ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ పని లేకుండా అర్ధరాత్రి సమయాల్లో రోడ్లపై వాహనాలతో తిరుగుతున్న 10 మంది యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా, జైలు శిక్ష కూడా పడే అవకాశాలుఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. రాత్రివేళలో నిర్జన ప్రదేశాల్లో, వీధుల్లో సంచరించడం, వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

# ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్



**మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్**

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ కొండపాక స్కూల్లో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విట్టల్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం అందులో ముగ్గురు విద్యార్థులు మండల స్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీ పి శ్రీనివాసరెడ్డి విజేతలకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి ఎన్ స్వాతిక జెడ్పి గర్ల్స్ హై స్కూల్, రెండవ బహుమతి వై హర్షిత కేజీబీవీ కొండపాక, మూడో బహుమతి ఎస్ భారతి కేజీబీవీ కొండపాక మండల స్థాయికి ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల నుండి విచ్చేసిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నల్లగొండ ప్రెస్ మీట్ లో చల్ల శ్రీలతరెడ్డి




మనప్రజాప్రతినిధి//నల్గొండ: నల్గొండ -వరంగల్ - ఖమ్మం నియోజకవర్గానికి జరగనున్న ఉపాధ్యాయుల(టీచర్స్) ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా, బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ సరోత్తంరెడ్డి గెలుపును కాంక్షిస్తూ నల్గొండ జిల్లా కేంద్రంలో ఎర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు మాజీ ఎమ్మెల్సీ శ్రీ ఎన్. రాంచందర్ రావు , నల్గొండ - వరంగల్ - ఖమ్మం నియోజకవర్గానికి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ సరోత్తం రెడ్డి , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , శ్రీ కాసం వెంకటేశ్వర్లు,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గంగిడి మనోహర్ రెడ్డి , నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి తదితర ముఖ్య నాయకులతో పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ చల్ల శ్రీలతరెడ్డి.

# అక్రమ అరెస్ట్ లను ఖండించిన కిష్టయ్య




మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని మరణించిన వీఆర్ఏల స్థానంలో కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరుతూశాంతి యుతంగా చలో హైదరాబాద్ పిలుపునిస్తే వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న వారిని అరెస్టులు చేయడం ప్రభుత్వానికి తగదని తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు మిద్దెకిష్టయ్య అన్నారు. ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ ముందస్తు అరెస్టుల చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీఆర్ఏలను వివిధ శాఖలలోకి ప్రమోట్ చేస్తూ జీవో విడుదల చేశారు అదే సందర్భంలో 61 సంవత్సరాలు నిండిన వారిని, మరణించిన వారి యొక్క వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించరు. అధికారంలోకి వస్తే వెంటనే వారసులందరినీ వివిధ శాఖలోకి వెళ్లిన వారిని రెవెన్యూ వ్యవస్థలోనే కొనసాగిస్తామని అనేక సందర్భాలలో ప్రకటించారు వారసులకు ఉద్యోగం ఇవ్వలేక, రెవిన్యూ వ్యవస్థలో విలీనం చేయలేక వీఆర్ఏలు అందర్నీ ఆందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి శాంతియుత ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి అరెస్టులను నిలిపివేసి 60 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులందరికీ నియామకాలు చేపట్టి రెవెన్యూ వ్యవస్థను పటిష్ట పరచాలని కోరారు వారు చేస్తున్న పోరాటానికి మా మద్దతు ఉంటుందని అన్నారు అరెస్ట్ అయిన వారిలో తూపాల్రా సత్తయ్య, బొందయ్య,నరసింహులు తదితరులు ఉన్నారు.

# వైఎఫ్ఎస్ఐ కార్యక్రమం



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సిద్ధిపేటలో వాణిజ్య శాఖ విభాగం మరియు వ్యవస్థాపక అభివృద్ధి విభాగం సంయుక్తంగా విజయవంతమైన వ్యవస్థాపకులపై పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది ఏర్పాటు చేయబడినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి జీవన్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థినిలు తయారుచేసిన పోస్టర్లను పరిశీలించారు నవ కల్పన వ్యవస్థాపకుల గురించి విద్యార్థులు తయారు చేసి వారి గురించి వివరించిన తీరు అద్భుతంగా ఉందని పేర్కొన్నారు ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందుతుందని ఇది భవిష్యత్తుకు దోహదకారి అవుతుందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారుఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్యామ్ ,డాక్టర్ స్రవంతి, డాక్టర్ సువర్ణ దేవి, హరి ప్రసాద్, తిరుపతి, బాల్ లక్ష్మి, ఇందిరా,నాగరాణి, వీణ, సంతోష్, ఉమారాణి విద్యార్థులు పాల్గొన్నారు

# హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసిన మాజీ వార్డ్ మెంబర్లు

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:విశ్వనాథ్‌పల్లి గ్రామంలోమంగళవారం రోజు తాజా మాజీ వార్డు మెంబర్లు కోడెల రవి, గౌడుగు రాజు, సత్తయ్య,పేర్ల మహేష్, గౌడుగు బాలరాజు, అర్జున పట్ల కనకయ్యల ఆధ్వర్యంలో అదితి హాస్పటల్ ప్రజ్ఞాపూర్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసారు. ఈ శిబిరం లో 103 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి తగు మందులు ఉచితముగా అందించారు. చికిత్స లో



భాగంగా అవసరం ఉన్న వారిని మరసటి రోజు ఉచిత బస్ ఏర్పాటు చేసి హాస్పిటల్ కు తీసుకెళ్లి వైద్యం అందిస్తామని, అలాగే మా హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలు, హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా కూడా సేవలు పొందే వెసులుబాటు వుంది అన్నారు ఆరోగ్య సిబ్బంది. ఈ వైద్య శిబిరం లో డాక్టర్ నగేష్ గౌడ్ (ఎండీ) , డాక్టర్ రాజు, మార్కెటింగ్ మేనేజర్ కళ్యాణ్ .సాయి తేజ. తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ యాత్రికులను ఆకర్షించేలా పాలేరు లేక్ పార్క్ వద్ద పనులు చేపట్టాలి పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లా అభివృద్ధికి చర్యలు పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చరిత్ర



ప్రతిబింబించేలా అభివృద్ధి చేయాలని, ఆ దిశగా అధికారులు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు.నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు పార్క్, ఖమ్మం ఖిల్లా వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ చారిత్రాత్మక ప్రాంతాల వద్ద సిమెంట్ కట్టడాలను తగ్గించాలని, అక్కడ చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో మన చరిత్ర ప్రతిబింబించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చారిత్రక ప్రాంతాల సందర్శకులకు మన చరిత్ర తెలిసే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అన్నారు. బౌద్ధ స్తూపం వద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, అక్కడ వాకింగ్ పార్క్ ఏరియా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. రాతి శిల్పాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు అధికంగా పర్యాటకులు వచ్చే విధంగా జాతీయ రహదారులలో, ముఖ్యమైన కూడలీల వద్ద సమాచార బోర్డులు, పర్యాటక ప్రాంతాలకు దారి చూపించే సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. మన చరిత్ర తెలిసే విధంగా చారిత్రాత్మక ప్రాంతాల వద్ద బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులు, వసతుల కల్పన చేయాలన్నారు.ప్రపంచంలోని ఏథెన్స్ లోని పార్థినన్, ఈజిప్టు కర్నాక్ టెంపుల్ వద్ద అక్కడి చరిత్ర తెలిసే విధంగా అద్భుతంగా ఏర్పాట్లు చేశారని, అదేవిధంగా మన జిల్లాలోని చారిత్రక ప్రాంతాలలో కూడా ప్రజలకు సులువుగా చరిత్ర అర్థమయ్యే విధంగా ఏర్పాట్లు చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాలేరు లేక్ పార్కు వద్ద ఉన్న పాత నిర్మాణాలకు కావాల్సిన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సందర్శన ప్రాంతాలుగా తీర్చి దిద్ది, చక్కటి ప్రాంతం సందర్శించిన అనుభూతి కలిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు పార్క్ వద్ద అవసరమైన టాయిలెట్ బ్లాక్, టికెట్ కౌంటర్, ముఖ్యమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సందర్శకుల బోటింగ్ కు చర్యలు చేపట్టాలని, కాటేజీల నిర్మాణానికి ప్రణాళిక చేయాలని తెలిపారు.ఖమ్మం ఖిల్లా వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాత్రికేయులు, ఉద్యోగులు, జిల్లాలోని ఇతర ప్రముఖులు పలుమార్లు ఖమ్మం ఖిల్లాను సందర్శించేలా కార్యక్రమాలు రూపొందించాలని, పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లాను అభివృద్ధి చేసేందుకు అక్కడ నాలుగు నుండి ఐదు వ్యూ పాయింట్ లను అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖిల్లా చుట్టూ ఫెన్సింగ్ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోప్ వే నిర్మాణానికి సమస్యల పరిష్కారం త్వరితగతిన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఆర్కిటెక్చర్ వి. సత్య శ్రీనివాస్, సీనియర్ ఇంజనీర్ వెంకటేష్, టూరిజం శాఖ డిఇ లు ఎన్. రామకృష్ణ, ఎం. వి. శ్రీధర్, పురావస్తు శాఖ ఏడి లు బి. మల్లు నాయక్, ఎన్. నర్సింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ అగ్ని ప్రమాదం

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ చర్లపల్లి: మేడ్చల్ జిల్లా చర్లపల్లి పారిశ్రామిక వాడ ఫేస్ వన్ లో సర్వోదయ కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం ఎగిసిపడుతున్న మంటలు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది అదుపులోకి రాని మంటలు.



**-చర్లపల్లి పారిశ్రామిక వాడ ఫేస్ వన్ లో కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం**

# జానారెడ్డి పై మల్లన్న ఫైర్

మనప్రజాప్రతినిధి//హైదరాబాద్ : కుల గణన సర్వే ఓ దొంగ సర్వే కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆరోపించారు బీసీలను రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని తీన్మార్ మల్లన్న మండిపడ్డారు హైదరాబాదులోని తన ఆఫీసులో కుల గణన సర్వే పేపర్ లు తగలబెట్టారు కుల గణన సర్వే ను జానారెడ్డి చేయించారు ఈ సర్వే ను మేము ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోం ఈ విషయాన్ని బీసీలు సహించరు సర్వేలు దాదాపు 40 లక్షల మంది బీసీలను తగ్గించడం అన్యాయం




**-కుల గణన సర్వే పేపర్లు తగలబెట్టిన తీన్మార్ మల్లన్న**

# ప్రత్యేక పూజలు

మనప్రజాప్రతినిధి/)మేడ్చల్ జవహర్ నగర్:ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెడుతున్న సందర్భంగా భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, నాయకులు రాజుయదవ్ , కసరవేని యాదగిరి, నాయకం భాస్కర్, భాను చందర్,సాయి కృష్ణ, ఉపేందర్ తదితరులు .



**-భువనగిరి శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్**

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంజి చంద్రమౌళి నీ పరామర్శిస్తున్న

మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: ప్రియతమా నాయకులు అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ్ అండదండలు ఉంటాయిలిఅధైర్యపడవద్దు మూడు సంవత్సర కాలంగా అరోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతున్న హుజూర్ నగర్ పట్టణ లో ని లిమూడవ వార్డుకు చెందిన లి గంజి చంద్రమౌళిని లిఆయన నివాసంలో ఈరోజు పరామర్శించిన టీ.పీ.సీ.సీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు లు గంజి చంద్రమౌళి ఆరోగ్య స్థితిగతులను యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయనకి ప్రేమతో, ఆప్యాయతతో అల్ప ఆహారాన్ని తినిపిస్తూ సరదాగా



**-టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా, సమ్మెటసుబ్బరాజు ప్రేమ ఆప్యాయతతో గంజి చంద్రమౌళికి అల్ప ఆహారాన్ని తినిపిస్తూ ముచ్చటిస్తున్న నాయకులు**

గడుపుతూ ముచ్చటించారు.. కాంగ్రెస్ పార్టీలో చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకునిగా ఎదిగి అధికారంలో ఉన్నా లేకున్నా ఒడిదుడుకులనులిఎదుర్కొంటూ వీర సైనికులలిపోరాడాడని ఆయనకి ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ, ప్రియతమా నాయకులు అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి అండదండలు ఎల్లవేళలా ఉంటాయని అధైర్య పడవద్దు అని ఆయనను, ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యాన్నిఅందించారుభగవంతుని దయతో అందరి ఆశీస్సులతో ఆరోగ్యం త్వరగా కోలుకుంటుందని మరల జనజీవన స్రవంతిలో కలిసి ప్రజల మధ్యకు వస్తారని ఈ సందర్భంగా వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే ముస్తఫా,వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, ఎస్ కే యూసుఫ్, అన్వర్, సైదులు గంజి శివ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకి విధేయుడనై ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: నా మీద నమ్మకంతో గత 25 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ పార్టీకి పని చేసినందుకు గాను నన్ను గుర్తించి నాకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఓబిసి చైర్మన్ పదవి కట్టబెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి కి సీనియర్,నాయకులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి



**-జవహర్ నగర్ ఓబీసీ సెల్ చైర్మన్ గా పసుపులేటి వీరభాస్కరరావు**

తోటకూర జంగయ్య యాదవ్ కి మరియు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్ కి పేరుపేరునా ధన్యవాదాలు పెద్దలు నాపై అపార నమ్మకంతో నాకు ఈ బాధ్యతను కట్టపెట్టినందుకుగాను తూచా తప్పకుండా పెద్దల అడుగుజాడల్లో నడుస్తూ పార్టీకి ప్రజలకి విధేయుడనై ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేస్తునాను. జవహర్ నగర్ లో బీసీ కమిటీలు రద్దు.జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సంబంధించి బీసీ కమిటీలన్నీ రద్దు అయినయి.ఇకపై నూతన కమిటీలో పదవులు పొందడానికి అర్హత కలవారు తమ బయోడేటాను తనకు ఇచ్చినట్లయితే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి వారికి పదవులు వచ్చేందుకు తన వంతు కృషి చేస్తాను.

## బాలురు లక్ష్యాలను చేరుకోవాలి



**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**
**-ప్రతీ విద్యార్థి బాగా చదువుకొని జీవితంలో ఉన్నతమైన స్థానం లో స్థిరపడాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు**

మెదక్//మనప్రతినిధి: మంగళవారం హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి గ్రామంలో వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మమేకమై మెనూ పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ పరీక్షలసమయం దగ్గర పడుతున్నందున సబ్జెక్టుల వారీగా బోధన సామర్థ్యాలను మెరుగుపరచుకొని ఉత్తీర్ణత సాధించాలని ఇటు చదువులు చెప్పిన గురువులకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహంలో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల వసతి గృహ వార్డెన్, సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై అవగాహన



మెదక్//మనప్రజాప్రతినిధి: -గ్రామపంచాయతీ వార్డు వారి ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తో కలిసి గ్రామపంచాయతీ వార్డు వారి ఓటర్ జాబితా, బ్యాలెట్ పేపర్స్, బ్యాలెట్ బాక్సులు పోలింగ్ నిర్వహణకు కావలసిన మెటీరియల్ సిద్ధం చేసుకోవడం,సంబంధిత విషయాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సంపూర్ణ అవగాహన చేయడం జరిగింది. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో 493 గ్రామపంచాయతీలలో 5,25,478 ఓటర్స్ ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు-2,52,797 ఓటర్లు ఉండగా, మహిళా ఓటర్లు-2,72,672 ఉన్నారని, అలాగే ట్రాన్స్ జెండర్స్-09 మంది ఉన్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన ఓటర్ జాబితాను అనుసరించి గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను సిద్ధం చేయడం జరిగిందని ఇందులో అనుబంధం 1 అనుబంధం 2 కొత్తగా అనుసంధానం చేయడం జరిగిందని ఇట్టి విషయాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ టీఎం కాలిక్, సిపిఎం నుండి నరసమ్మ, టిఆర్ఎస్ పార్టీ ఆంజనేయులు,బి ఎస్ పి సిద్ధి రాములు,బిజెపి నుంచి చల్ల నరేందర్, సి.పి ఐ నుండి విజయలక్ష్మి వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మెడికల్ కళాశాలను ఆకస్మికంగా తనికి



**మెదక్ మెడికల్ కళాశాలను ఆకస్మికంగా తనికి చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్//మనప్రజాప్రతిప్రతినిధి: మెదక్,పిల్లి కోటాల్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య విద్యార్థుల తో వారి విద్య భోదన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల క్యాంటీన్ నిర్వహణ, ల్యాబ్ నిర్వహణ, హాస్టల్ వసతుల గురించి ప్రిన్సిపాల్ డిఆర్ . రవీంద్ర కుమార్ కలెక్టర్ కు వివరించారు. విద్యార్థులకు ఏవిదమైన ఇబ్బందులు లేకుండా అన్నీ ఆదునిక సౌకర్యాలతో విద్య భోదన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైస్ ప్రిన్సిపాల్ డి ఆర్. జయ , సూపరిండెంట్ శివదయాళ్ విద్యార్థిని, విద్యార్థులు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మ ను దర్శించుకున్న జడ్జి




పాపన్నపేట//మనప్రజాప్రతినిధి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. దుర్గమ్మ ను ఇబ్రహీంపట్నం కోర్టు,రంగారెడ్డి జిల్లా సివిల్ న్యాయమూర్తి రీటా లాల్ చంద్ దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. అర్చకులు పార్థివ శర్మ మాత కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## చల్లా శ్రీలతరెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం




మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కి మద్దతుగా నరేంద్ర మోడీ కి పాలాభిషేకం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతరెడ్డి మరియు టౌన్ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ లోని కేటాయింపులను కొనియాడుతూ, నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి మాట్లాడుతూ 2014లో పన్ను రాయితీ పరిమితి 2,00,000/- వరకే ఉండేదని, మధ్యతరగతి మరియు ఉద్యోగస్తుల జీవితాలను మెరుగుపరిచే విధంగా 12,00,000/- వరకు పన్ను రాయితీని ప్రకటించడం నరేంద్ర మోడీ గారు దేశ ప్రజలకు ఇచ్చిన గొప్ప బహుమతి అని , రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పరిమితి 3,00,000/- నుండి 5,00,000/- వరకు పెంచి 3% వడ్డీతో ఇవ్వడం జరుగుతుందని, ప్రధానమంత్రి ధన్ ధాన్య యోజన ద్వారా 1.7 కోట్లకు పైగా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని , తెలంగాణ రైతుల రసాయన ఎరువుల కోసం 33 వేల కోట్ల సబ్సిడీని ప్రకటించడం జరిగిందని, 36 రకాల



ప్రాణాంతక వ్యాధులకు వాడే ఔషధాలకు పన్ను రాయితీని కల్పించడం దేశ పురోగతి కి తోడ్పడుతుందని , గ్రామీణ మహిళ వ్యవసాయదారులకు 10 వేల కోట్ల విలువైన పథకం ద్వారా , 5 లక్షల మంది మహిళ వ్యవసాయదారులకు 2 కోట్ల వరకు రుణ సదుపాయం ద్వారా మహిళా సాధికారత చేకూరనుందని మాట్లాడడం జరిగింది. టౌన్ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లను పెంచుతూ మరియు గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలకు బ్రాడ్ బ్యాండ్ సేవలు కల్పిస్తూ బడ్జెట్లో కేటాయించడం హర్షనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి ,టౌన్ ఉపాధ్యక్షులు ఉరిమల్ల రామ్మూర్తి, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు కాల్వ సైదులు, సీనియర్ నాయకులు మెట్టు శ్రీనివాసరెడ్డి, మెట్టు మధు,తాళ్లూరి రమేష్ నాయుడు , నంద్యాల వెంకటరెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జులు పుల్లెంల సైదులు, సంకలమద్ది మధు ,బూత్ అధ్యక్షులు కాంపెల్లి నారాయణరెడ్డి , పూర్ణచందర్రావు, తాటికొండ పరమేశ్వర్ రెడ్డి, కాలం నాగయ్య, వెన్నం సురేష్, , కొణతం కిరణ్, ఎచ్. సైదులు ,కాపర్తి కిరణ్, దేవిరెడ్డి నాగిరెడ్డి మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

## రోడ్డు ప్రమాదంలో మహిళ ఎస్సై మృతి?



జగిత్యాల జిల్లా//మనప్రజాప్రతినిధి: జగిత్యాల జిల్లా :ఫిబ్రవరి 04 రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్సై మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా చిన్న కోడూరులో చోటు చేసుకుంది శ్వేత గతంలో వెల్గటూరు లో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం జగిత్యాల జిల్లా డి సి ఆర్ బి లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న కొక్కుల శ్వేత గొల్లపల్లి వైపు నుండి జగిత్యాల వస్తుండగా చిల్వకోడూరు వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించబోయి చెట్టును బలంగా ఢీ కొట్టిందిఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఎస్సై శ్వేత తో పాటు బైక్ పైన ఉన్న మరో వ్యక్తి సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీలను జగిత్యాల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

## నూతన ప్లాంటును ప్రారంబించిన మాజీ ఎమ్మెల్యే

మనప్రజాప్రతినిధి//మిర్యాలగూడ: బోధిధర్మ బయోఎంజైమ్ ఆయుర్వేద పీఠం ఆధ్వర్యములో బయో ఎంజైమ్ శుద్ధి చేసే నూతన ప్లాంటును ప్రారంబించిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే బీ ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామములో భోధిధర్మ పీఠం ఆధ్వర్యములో ప్రపంచ క్యాన్సర్ డే సందర్బంగా ఆయుర్వేద బయోఎంజైమ్ శుద్ధి చేసే నూతన ప్లాంటును లిమిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే బీ ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు గారు ముఖ్యఅతిదిగా పాల్గొని ప్రారంబించారు.. అనంతరం క్యాన్సర్ రోగులకు ఉచిత ఆయుర్వేద మందులు పంపిణీ చేశారుకార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, నారాయణ రెడ్డి, హాతీరాం నాయక్, ధనావత్ చిట్టిబాబు నాయక్, భోధిధర్మ వ్యవస్థాపకులు పండిట్ శ్రీనివాస్ గురుజి,



ఉపేంద్ర గుప్తా, మూశాలి ఖాన్, మునీర్, సుప్రియా, మదన్ మోహన్, సోమారాజు, కీర్తి సంతోష్, భీష్మ తదితరులు పాల్గొన్నారు..



## ఆశ వర్కర్లకి హెరిటేజ్ మార్పులు కలపాలని సిఐటియు డిమాండ్

మనప్రజాప్రతి నిధి//గరిడేపల్లి: గరిడేపల్లి లో సిఐటియు ఆధ్వర్యంలో కరిడేపల్లి పీఎస్లో జనరల్ బాడీ జరిగినది మండాది ఉమా అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు యాకూబ్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకి వెయిటేజ్ మార్కులు కలపాలని ఆశ వర్కర్లను గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం దాటిన క్రమబద్ధీకరణ చేయకపోవడం బాధాకరమని అన్నారు ఆశ వర్కర్లు సర్వే చేసిన బిల్లులు విడుదల చేయాలని ఈ కార్యక్రమంలో పోలేపల్లి బువ్వమ్మ కడప నాగమణి జయమ్మ సుధా ప్రమీల భవాని వెంకటమ్మ సుజాత అశ్విని ఉమా పద్మ